


# నవభూమి
## నల్లగొండ
అనుబంధం

15 అక్టోబర్,2024 మంగళవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


# పత్తి కొనుగోళ్లు లేక నష్టపోతున్న రైతు

- తెల్ల బంగారం.. దళారులపరం
- జిల్లాలో నేటికీ ప్రారంభంకాని సీసీఐ కేంద్రాలు
- అప్పుల బాధ తట్టుకోలేక తక్కువ ధరకే అమ్మివేత
- క్వింటాకు రూ.1500 వరకు నష్టపోతున్న రైతులు
- తరుగు పేరుతో క్వింటాకు రెండు కేజీలు కోత
- జిల్లాలో 5.45 లక్షల ఎకరాల్లో పత్తి సాగు

**నల్లగొండ-నవభూమిబ్యూరో:** వానకాలం సీజన్‌లో రైతు పండించిన తెల్లబంగారాన్ని కొనుగోలు చేయడానికి ప్రభుత్వానికి మనసు రావడం లేదు. ఇప్పటికే రెండు పికింగ్స్ పత్తి చేతికి వచ్చినప్పటికీ సీసీఐ కేంద్రాలు ప్రాంరంభించ లేదు. పెట్టుబడి ఖర్చులు, అప్పుల బాధ తట్టుకోలేక రైతులు పత్తిని తక్కువ ధరకే అమ్ముకోవాల్సి వస్తున్నది. ప్రస్తుతం మద్దతు ధర క్వింటాకు రూ.7,521 పలుకుతుండా గ్రామాల్లో ఇప్పటికే తిష్ట వేసిన దళారులు నాణ్యత, తేమ పేరుతో క్వింటాకు రూ.6,000 నుంచి రూ.6 300 వరకు మాత్రమే చెల్లిస్తున్నారు. దాంతో రైతులు క్వింటాకు రూ.1200 నుంచి రూ.1500 వరకు నష్టపోతున్నారు. అయితే జిల్లాలో పత్తి కొనుగోలు చేయడానికి 23 జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలు టెండర్లల్లో పాల్గొనగా పత్తి కొనుగోలు చేసే కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) మాత్రం వారిని ఇప్పటివరకు నోటిఫై చేయలేదు. దాంతో మార్కెటింగ్ యంత్రాంగం కూడా చేతులు ముడ్చుకొని కూర్చుంది. ఈ నేపథ్యంలో పత్తి రైతులు దళారుల చేతిలో దగా పడుతున్నారు.

**ఏటా అక్టోబర్ ఫస్ట్ నుంచే..**

సాధారణంగా ఏటా సెప్టెంబర్ నుంచి పత్తి పంట తొలి పికింగ్ షురూ కానుండగా అక్టోబర్ ఫస్ట్ నుంచి సీసీఐ కేంద్రాలు పత్తి కొనుగోలు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తాయి. గతేడాది మద్దతు ధర కంటే మార్కెట్ ధర ఎక్కువగా ఉండటంతో సీసీఐ కేంద్రాలపై రైతులు పెద్దగా ఆసక్తి చూపలేదు. కానీ ఈ సారి సాగు పెరుగడంతోపాటు పంట ఉత్పత్తి కూడా ఎక్కువగా వస్తున్నందున మద్దత ధర కంటే మార్కెట్‌లో తక్కువగా ఉంది. దీంతో సీసీఐ కేంద్రాలు ప్రారంభించాలని రైతులు కోరుతున్నప్పటికీ సీసీఐ ప్రతినిధు మాత్రం పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం కూడా సీసీఐ ఒత్తిడి తేవడంలో విఫలమైంది.

**సీసీఐ నోటిఫై చేస్తేనే..**

నల్లగొండ జిల్లాలో 5,45, 251 ఎకరాల్లో పత్తి సాగు కాగా 3.56 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి దిగుబడి రానున్నది అధికారుల అంచనా. గతేడాది కంటే ఈ సారి పత్తి దిగుబడి ఎక్కువ రానుండడంతో త్వరగా సీసీఐ కేంద్రాలు ప్రారంభించాలని కలెక్టర్ సైతం ఆదేశించారు. దాంతో 23 జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలు టెండర్లలో పాల్గొన్నారు. వీటిని గుర్తించడంలో సీసీఐ నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నది. సీసీఐ నోటిఫై చేస్తేనే మార్కెటింగ్ శాఖ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది.

**దళారులకు విక్రయిస్తున్న రైతులు..**

ఈ సీజన్‌కు సంబంధించిన పత్తి ఇప్పటికే ఒకటి రెండు పికింగ్స్ పూర్తి కావడంతో రైతులు విక్రయానికి సిద్ధమయ్యారు. సీసీఐ కేంద్రాలు లేకపోవడంతో దళారులకు విక్రయించాల్సి వస్తున్నది. అప్పులు తెచ్చి పంటకు పెట్టుబడులు పెట్టడం, వాటికి వడ్డీలు పెరుగడం వల్ల రైతులు పత్తిని నిల్వ చేసుకునే పరిస్థితులు లేవు. ప్రస్తుతం సీసీఐ మద్దతు ధర ప్రకారం క్వింటా పత్తి రూ.6,521 ఉండగా దళారులు మాత్ర రూ.6,00 నుంచి రూ.6300 వరకు మాత్రమే చెల్లిస్తున్నారని రైతులు అంటున్నారు. పైగా క్వింటాకు రెండు కేజీలు తరుగు కూడా తీస్తున్నట్లు చెప్తున్నారు. సీసీఐ కేంద్రాలు లేకపోవడం, అందులో విక్రయించినా డబ్బులు ఆలస్యంగా వస్తాయని రైతులు తక్కువ ధరకైనా దళారులకు అమ్ముతున్నారు.

**రైతులు తొందరపడి విక్రయించొద్దు**

జిల్లాలో పత్తి కొనుగోలు చేయడానికి 23జిన్నింగ్ మిల్లుల నుంచి టెండర్లు వేయగా, వాటిని నోటిఫై చేయాలని సీసీఐని ఫోర్స్ చేస్తున్నాం. నోటిఫై చేయగానే కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తాం. గ్రామాల్లో తక్కువ ధరకు పత్తి విక్రయిస్తున్నట్లు మా దృష్టికి కూడా వచ్చింది. కానీ రైతులు తొందర పడి విక్రయించి నష్టపోవద్దు. 8శాతం తేమతో తీసుకొస్తే మద్దతు ధర ఇస్తాం. ఆ తర్వాత తేమ 12శాతం వరకు పెరిగినా తీసుకుంటాం. కానీ ఒక్కో శాతానికి ధర ఉంటుందని నల్లగొండ మార్కెటింగ్ ఏడీ చాయాదేవి తెలిపారు.



# 'మూసీ' కి సిబ్బంది కొరత

**సూర్యాపేట-నవభూమిప్రతినిధి:** ఉమ్మడి జిల్లాలో 33 వేల ఎకరాల భూములకు సాగునీరు అందిస్తున్న మూసీ ప్రాజెక్టుని సిబ్బంది కొరత వెంటాడుతోంది.రిజర్వాయర్ డ్యామ్ నిర్వహణ, కుడి, ఎడమ కాలువలు, డిస్ట్రిబ్యూటరీల పర్యవేక్షణ, చిన్నచిన్న మరమ్మతులు తదితరాల కోసం ఇంజినీరింగ్ అధికారులు మొదలుకొని నీటి పారుదలశాఖలోని 21 విభాగాలకు సంబంధించి మొత్తం 105 పోస్టులను అప్పట్లో కేటాయించారు. అందులో ప్రస్తుతం 21 మంది ఉద్యోగులు మాత్రమే పనిచేస్తుండటం గమనార్హం. చివరి ఆయకట్టు భూముల వరకు నీటిని అందించేందుకు 15 మంది లస్కర్లను ఓఅండ్ఎం, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో నియమించారు. ఒక డీఈఈ, నలుగురు ఇంజినీర్లు, వర్క్‌ఇన్స్‌పెక్టర్లు, ఎలక్ట్రీషియన్, లస్కర్లు తదితర 17 మంది ఉద్యోగులు ఉన్నారు.

వాస్తవానికి కుడి, ఎడమ కాలువలో నీరు చివరి ఆయకట్టు వరకు వెళ్లడం, ఎర్త్‌డ్యామ్ నిర్వహణ కోసం 52 మంది లస్కర్లు అవసరమని నీటిపారుదలశాఖ ఉన్నతాధికారులు ప్రాజెక్టు ప్రారంభ కాలంలో పోస్టులను మంజూరు చేశారు. మూసీ కాలువలకు నీరు విడుదల చేసిన సమయంలో డ్యామ్‌పై, కుడి, ఎడమ కాలువలపై పగలు, రాత్రి నిరంతరం పర్యటించే అధికారులు, సిబ్బంది సంఖ్య ఏయేటికాయేడు తగ్గి పోతుండటంతో పర్యవేక్షణ కొరవడుతోంది.

**ఖాళీ అయితే భర్తీ లేదు**

నీటిపారుదలశాఖ నుంచి మూసీ ప్రాజెక్టుకు కేటాయించిన సిబ్బంది పోస్టు ఖాళీ అయితే భర్తీ కాకుండా మిగిలిపోతుంది. అధికారులు, ఉద్యోగులు ఉద్యోగ విరమణ పొందడం, ఇతర ప్రాంతాలకు బదిలీ అవడం, అనారోగ్య కారణాలతో మృతిచెందడం తదితరాలతో పోస్టులు ఖాళీలు అవుతున్నాయి. డ్యామ్, కుడి, ఎడమ కాలువలకు ఐదుగురు ఇంజినీర్లు అవసరం కాగా దశాబ్దకాలం నుంచి మూడు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇటీవల ప్రభుత్వం భర్తీచేసిన ఇంజినీర్ ఉద్యోగాల్లో మూసీకి ముగ్గురు వచ్చారు. మూసీకి ఉన్న 21 రకాల క్యాడర్ ఉద్యోగుల్లో ప్రస్తుతం 10 క్యాడర్ ఉద్యోగుల పోస్టులు ఏళ్లతరబడి ఖాళీగా ఉంటున్నాయి.


**శిథిల భవనాలు.. అపహరణకు గురవుతున్న ఆస్తులు..**

మూసీ అధికారులు, సిబ్బంది నివాసం ఉండేందుకు సూర్యాపేట, కేతేపల్లి, మూసీ డ్యామ్ దిగువన, పిల్లలమర్రిలో క్వార్టర్లు నిర్మించారు. వాటిలో ఉండేవారు లేకపోవడం, నిర్వహణ కొరవడటంతో అవి ప్రస్తుతం శిథిలమవుతున్నాయి. సిబ్బంది లేక కాలువలపై పర్యవేక్షణ కొరవడి డిస్ట్రిబ్యూటరీల షట్టర్లు, ఇనుప రాడ్లు, వంతెనల రెయిలింగ్, క్వార్టర్ల తలుపులు, కిటికీలు అపహరణకు గురవుతున్నాయి. రెండున్నర దశాబ్దాల క్రితం మూసీ పర్యాటకానికి తలమానికంగా ఉన్న అతిథి గృహం ఇప్పుడు ఆనవాళ్లు కోల్పోయింది.

### పొరుగు సేవల పద్ధతిన సిబ్బంది

మూసీ నీటిని ఆయకట్టుకు విడుదల చేసినందున 15 మంది ఔట్‌సోర్సింగ్ పద్ధతిన లస్కర్లను నియమించి నీటి విడుదల పర్యవేక్షణ చేస్తున్నాం. ఇబ్బందులు రాకుండా ప్రస్తుతం ఉన్న సిబ్బందితో పనులు కొనసాగిస్తున్నాం. రైతులు కూడా సహకరించి నీటి వృథా కాకుండా జాగ్రత్తలు తీసుకుంటే చివరి ఆయకట్టు వరకు నీరు పారేలా సహకరించాలి.

**– చంద్రశేఖర్, డీఈఈ, మూసీ**



## నేటి నుండి నవంబర్ 15 దూడలకు గాలికుంటు వ్యాధినివారణ టీకాలు

### పశువైద్యాధికారి డాక్టర్ రమాదేవి



**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 14:–** ఈ నెల 15నుండి నవంబర్ 14 వరకు 3 నెలలు పైబడిన దూడలకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయనున్నట్టు మండల పశువైద్యాధికారి డాక్టర్ నాయిని దుర్గారమాదేవి విలేఖరులకు సోమవారం తెలిపారు. మిర్యాలగూడ పట్టణానికి పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శంకర్ రావు, విఏ ఆసీమ్, ఓఎస్ లు నారాయణ, శ్యాంలు, గోపాలమిత్రలు, శ్రీను, ప్రవీణ్, నాగమ్మ, శ్రీనులు మిర్యాలగూడ మండలంలోని కొన్ని గ్రామాలు, పట్టణంలోని కొన్ని వాడల్లో, ఆలగడప పశు వైద్యశాల పరిధిలోని 27 గ్రామాలకు డాక్టర్ రమాదేవి, విఏ సుబానా, శ్రీకాంత్, ఓఎస్ వాళ్యా, విజయ, గోపాలమిత్రలు వెంకట్ రెడ్డి, అశోక్, తుంగపాడు పివిసి పరిధిలోని 27 గ్రామాలకు డాక్టర్ జ్ఞానేశ్వర్ ప్రసాద్, విఎల్ఓ నజీర్, జెవిఓ జానిపాషా, కృష్ణ, ఓఎస్ నర్సయ్య, ఎఎంలు వెంకట్ రెడ్డి, విజేందర్, సతీష్, ప్రభాకర్, సందీప్ లు ప్రతి రోజు ఉదయం 7 నుండి 11 గంటల వరకు బృందాలకు కేటాయించిన గ్రామాలకు సిబ్బందితో టీకాలు వేస్తారని తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కాంగ్రెస్ నేత బాలు జన్మదినం... యువకుల రక్త దానం



**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 14:**–నల్లగొండ డిసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ జన్మదిన సందర్భంగా శ్రీ ఆయుష్మాన్ భవ ఫౌండేషన్ (మిత్రబృందం) ఆధ్వర్యంలో సోమవారం రక్తదానం శిబిరం నిర్వహించారు. పట్టణంలోని బంగారుగడ్డలో రక్తదానం శిబిరం నిర్వహించగా 50 మంది యువకులు రక్తదానం చేశారు. సేకరించిన రక్తాన్ని ఫౌండేషన్ ద్వారా పేదప్ ఆప్రజలకు అత్యవసర పరిస్థితిలో ఉచితంగా అందించనున్నారు. ఈ శిబిరాన్ని చిలుకూరి బాలు ప్రారంభించారు యువకులు రక్తదానం చేయడంలో ముందుండాలని ఆపదలో ఉన్న పేదవారికి రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని కోరారు. ప్రతి మూడు నెలలకు ఓసారి రక్తదానం చేయడం వల్ల కొత్త రక్తం తయారవుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకొని ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు దేశిడి శేఖర్ రెడ్డి, ఎండి.మొయిజ్, షేక్ అబ్దుల్లా, ఫయాజ్, మహ్మద్ షఫీ, షైక్ మునీర్, రహీం, ఖాజా, షరీఫ్ పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్న వారిపై జరిమానా విధిస్తున్న మున్సిపల్ అధికారులు

**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 14:–** మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో ప్లాస్టిక్ కవర్ల అమ్మకంపై నిషేధం అమలు చేస్తూ జరిమానాలు విధిస్తున్న మున్సిపల్ అధికారులు. సోమవారం పట్టణంలోని వివిధ దుకాణాలను తనిఖీ చేశారు. ఆర్.సత్యనారాయణ అనే వ్యాపారి నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వినియోగించడంతో జరిమానా విధించామని కమిషనర్ ఎండీ.యూసుఫ్ తెలిపారు. నిబంధనలకు అనుగుణంగా 120 మైక్రోన్ లోపు ప్లాస్టిక్ వినియోగించాలని, మట్టిలో కలిసే ప్లాస్టిక్ వినియోగించాలని కోరామని అయిన పాటించని వారిపై ప్రతి రోజు తనిఖీ చేసి జరిమానా విధిస్తామని ఆయన తెలిపారు. తనిఖీల్లో శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, హెల్త్ అసిస్టెంట్ జాఫర్, జవాన్లు సాదిక్, నాగరాజు పాల్గొన్నారు.



# ప్రభుత్వం ప్రైవేట్ ఇంటర్ , డీగ్రీ, పిజి కళాశాల యాజమాన్యాలతో చర్చలు జరిపి సమ్మె విరమింపచేయాలి

## ఎస్ఎఫ్ఐ డిమాండ్




**మిర్యాలగూడ–నవభూమిప్రతినిధి**–స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులు ముందుకు పోయేదేలా అని జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్ ఆన్నారు. ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు లో ముఖ్య భూమిక పోషించిన పేద మధ్యతరగతి విద్యార్థులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడింది న్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పేద, మధ్యతరగతి విద్యార్థుల పక్షాన నిలబడి వారి చదువులు ముందు పోవాలంటే గత పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మార్పు కావాలి కాంగ్రెస్ రావాలని చెప్పిన రాష్ట్ర సిఎం తన వద్దనే వుంచుకున్న విద్యాశాఖ ను పటిష్టం చేయడానికి ఎవరి మీద నమ్మకం లేక నావద్ధనే వుంచుకున్నాను చెప్పిన రేవంత్ రెడ్డి సర్కార్ కు ఇంటర్, డిగ్రీ, పిజి, బిటెక్ ఇతర కోర్సుల కళాశాలలో చదివే విద్యార్థుల గోడు ప్రభుత్వాలకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులు ముందుకు పోవాలంటే ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలలో చదువుకునే ప్రతి విద్యార్థికీ ఆర్టీఎఫ్, ఎంటిఎఫ పూర్తి స్థాయిలో నిధులు విడుదల చేస్తే విద్యార్థుల జీవితాలతో వెలుగులు నిండుతాయని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యూనివర్సిటీ పరిధిలోని ప్రయివేటు కళాశాల యాజమాన్యాలు సమ్మె నోటీసు ఇచ్చిన ప్రభుత్వంలో గాని విద్యా శాఖ అధికారులకు కాని చీమ కుట్టినట్లు లేదన్నారు. తక్షణమే విద్యా శాఖ అధికారులు ప్రయివేటు కళాశాలల యాజమాన్యాలతో చర్చలూ జరిపి స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసి సమ్మె విరమింపచేయాలని కోరడం జరిగింది. ప్రస్తుతం డిగ్రీ విద్యార్థి సెమిస్టర్ పరీక్షలు వస్తున్న నేపథ్యంలో సమ్మెతో తరగతులు నడవకుండా పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులు కోల్పోయే ప్రమాదం వున్నది తక్షణమే న్యాయమైన డిమాండ్ల పరిష్కారం చేయాలని కోరారు.

ప్రభుత్వం పంతాలకు పట్టింపులకు పోయి పేద, మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడితే ప్రభుత్వానికి కూడా గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని విద్యార్థులతో పెట్టుకున్న ప్రభుత్వాలు బ్రతికి బట్ట కట్టలేదన్న చరిత్రను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోవద్దని హెచ్చరించారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను సమికరించి ఆందోళన లకు పిలుపు నివ్వడం జరుగుతుందని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు న్యామాన్, ప్రసన్న, వీరన్న, సంపత్, మణి నాయక్, తరుణ్ పాల్గొన్నారు

# మహత్మ జ్యోతిబాపూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

## ■ బిసి నేత లింగంగౌడ్ డిమాండ్

**మిర్యాలగూడ అక్టోబర్ 14 నవభూమి:–** వరంగల్ జిల్లా దేశాయిపేటలో సామాజిక తత్త్వవేత మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహాన్ని ధ్వంసం చేయడం పట్ల బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తు పట్టణంలోని సాగర్ రోడ్డులోని పూలే విగ్రహానికి పాలాభిషేకం చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ సంస్కర్త, బడుగు బలహీన వర్గాల పెన్నిధి తన జీవితాన్ని పేద వర్గాలకు అంకితం చేసిన మహనీయుని విగ్రహాన్ని కూల్చడం మూర?పు చర్యగా జాజుల అభివర్ణించారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవిష్యత్ లో ఇలాంటివి పునరావృతం గాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు, ఏఐఎంఐఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ ఫారూక్, దేవతల సైదులు, నామ రవీందర్ పాల్గొన్నారు.



## ఈతకు వెళ్లి సాగర్ కాల్వలో గల్లంతు

### మృతదేహం లభ్యం



**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 14:–** నాగార్జునసాగర్ ఎడమ కాల్వలో ఈతకు వెళ్లి మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన పి.వెంకటాచారి (37) గల్లంతయ్యారు. ఆదివారం సాయంత్రం 5 గంటలకు మిర్యాలగూడ మండలం దొండవారి గూడెం గ్రామానికి బంధువుల ఇంటికి వెళ్ళిన పి.వేంకటాచారి ఈత కొట్టేందుకు గ్రామ శివారులోని సాగర్ కాల్వకు వెళ్లాడు. ఒకసారి ఈత కొట్టి ఒడ్డుకు చేరాడు. రెండోసారి 5:30 గంటలకు ఈత కొడ్తూ నీటి ప్రవాహ వేగం తట్టుకోలేక పోవడంతో భార్య సుష్మ చున్ని అందించిన ఫలితం దక్కలేదు. ప్రవాహంలో కొట్టుకుపోవడంతో మిర్యాలగూడ రూరల్ పోలీసులకు ఆదివారం రాత్రి ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి తడక వెంకటేశ్వర్లు రాజీనామా



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి అక్టోబర్ 14:**భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో సోమవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశ్వర్లు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం ఎల్లప్పుడూ తన వంతు సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన అన్నారు వలిగొండ ,పోచంపల్లి మండల సంబంధించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని వ్యక్తిగత కారణాలవల్ల రాజీనామా చేస్తున్నానని సదరు రాజీనామా అని జిల్లా అధ్యక్షుడు అందే సంజీవరెడ్డి ఆమోదించాలని ఆయన కోరారు. నన్ను నమ్మి ఇన్నేళ్లుగా పార్టీ సేవలో అవకాశం కల్పించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులకు తన వంతుగా కృతజ్ఞతలు తెలిపారు. రాజీనామా పట్ల కార్యకర్తలు ఎవరు ఆందోళనకు గురి కావద్దని ఆయన అన్నారు.



## సిఎంఆర్ఎఫ్ కింద రూ.38.6లక్షల చెక్కులు 130మందికి పంపిణీ



**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 14:**–మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మిర్యాలగూడ మండలం,దామరచర్ల, ఆడవిదేవులపల్లి, వేములపల్లి, మాడుగులపల్లి మండలాలకు చెందిన 130 మంది లబ్ధి దారులకు 38 లక్షల 60వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, పొడిల శ్రీనివాస్, టీ.అర్జున్, తలకొప్పుల సైదులు, మాలి కాంతరెడ్డి, ఎల్లారెడ్డి, ఎస్కే జిందా, డి.రవితేజ, సిద్దునాయక్, ముఫ్తీ ఉమర్, నరేందర్, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## వైన్స్‌లో రూ.10.84 లక్షలు మాయం




**గుర్రంపోడు–నవభూమి:** పండగ రోజున గుర్రంపోడులోని ఓ వైన్స్‌లో రూ.10.84 లక్షల నగదు మాయమైంది. ఈ ఘటన తాలుకు దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డయ్యాయి.

పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. శనివారం అర్ధరాత్రి 1:30 గంటలకు ఓ ఆగంతకుడు ఆదిత్య వైన్స్ పైకప్పు రేకును తొలగించి దుకాణం లోపలికి చొరబడి నగదు కట్టలను తీసుకుని ఉడాయించాడు. దుకాణం యజమాని పొనుగోటి నర్సింహారావు ఆదివారం ఉదయం దుకాణం షట్టరు తెరిచి చూడగా దొంగతనం జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు సీఐ ధనుంజయ, ఎస్ఐ నారాయణరెడ్డి ఘటనాస్థలాన్ని పరిశీలించి దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరాల్లో రికార్డయిన వీడియో ఫుటేజీల ఆధారంగా ముఖానికి మాస్కు, నల్లటి బనియను ధరించిన 30 ఏళ్ల యువకుడు ఈ చోరీకి పాల్పడినట్లు స్పష్టమవుతోంది. దుకాణ యజమాని ఫిర్యాదు మేరకు లభించిన ఆధారాలతో పోలీసులు దొంగ ఆచూకీ కనిపెట్టే ప్రయత్నంలో నిమఘ్నమయ్యారు.

ఇదిలా ఉండగా.. నల్గొండ జిల్లాలోని పలు వైన్స్‌ల్లో జరిగిన దొంతనాల్లో గుర్రంపోడు చోరీనే భారీ ఘటనగా చెబుతున్నారు. కొండమల్లేపల్లి, దేవరకొండ, నల్గొండ తదితర పట్టణాల్లో వైన్స్‌ల్లో దొంగతనాలు జరిగాయని, వాటిల్లో కూడా నల్లటి బనియను ధరించి మాస్కు వేసుకున్న వ్యక్తే దొంగతనానికి పాల్పడినట్లుగా గుర్తించారు. నెల్లూరు జిల్లా కొవ్వూరులో నివాసం ఉంటున్న నేపాలియన్ రమేష్ బిస్త్ నిత్యం పట్టణాల్లో తిరుగుతూ లాడ్జీల్లో ఉండి వైన్స్‌ల్లో దొంగతనాలకు పాల్పడుతున్నట్లుగా పోలీసుల వద్ద ప్రాథమిక సమాచారం ఉంది.

## పండించిన ప్రతి గింజను

# ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

### ■భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి అక్టోబర్** పురపాలక కేంద్రంలో సోమవారం పోచంపల్లి పిఏసిఎస్ ధాన్యపు కొనుగోలు కేంద్రం ప్రారంభానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల పక్షపాతిగ కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ ఏర్పడిన పదేళ్ల చరిత్రలో రెండు లక్షల రుణమాఫీ అందించిన ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన తెలియజేశారు. రుణమాఫీలో ఏర్పడిన సాంకేతిక సమస్యలను త్వరలోనే పూర్తి చేసి రుణమాఫీ అందించే విధంగా చర్యలు సిద్ధం చేస్తామని ఆయన అన్నారు. ధాన్యపు కొనుగోలు కేంద్రాలను ఎలాంటి ఇబ్బందులు ఎత్తకుండా ప్రభుత్వం ముందస్తు ప్రణాళికను రూపొందించిందని తెలిపారు. ఇందులో భాగంగా మండలానికి సంబంధించిన వడ్ల కొనుగోలు విషయంలోసమస్యలు తలెత్తినప్పుడు దానికోసం జిల్లా, మండల సమయమైన కమిటీలను రూపొందించామని ఆయన తెలిపారు. ఇందులో తాసిల్దార్, సివిల్ సప్లై అధికారులు తోపాటు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లు కూడా ఉంటారని ఆయన తెలిపారు .వీరు పర్యవేక్షణలో ప్రతినిత్యం వడ్ల కొనుగోలు ఏర్పడిన సమస్యలను పరిష్కరించి పరిష్కరించడం కొనసాగుతుందని తద్వారా వడ్ల కొనుగోలు వేగవంతం చేసి విధంగా కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. జిల్లాలో ఈ సంవత్సరం మూడు లక్షల క్వింటాళ్లు కొనుగోలు చేసే లక్ష్యంగా ప్రభుత్వ అధికారులు ప్రణాళికలు సిద్ధం చారని ఆయన అన్నారు. అందులో సగభాగానికి పైగా పోచంపల్లి ,వలిగొండ 40శాతం పైగా వడ్లను ఈ ప్రాంత రైతుల పండిస్తున్నారని అన్నారు.వారి కోసం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటూ ఇప్పటికే లారీలను కూడా సిద్ధం చేసామని ఆయన అన్నారు . ప్రాంతంలో పండిన వడ్లను ఈ మండల రైస్ మిల్లులో కొనుగోలు చేయాలని రైతులు పెట్టిన ప్రతిపాదన అమలయ్యే విధంగా కృషి చేస్తామని ఆయన తెలిపారు. కొనుగోలు విషయాలలో రైతులు ఎలాంటి అపోహలు పోకుండా ప్రభుత్వాన్ని ఇచ్చే మద్దతు ధర పొంది ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వీరితోపాటు జిల్లా సివిల్ సప్లై అధికారి వనజాత, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, ఎమ్మార్వో మందాడి మహేందర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కందడి భూపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, జిల్లావ్యవసాయ సహాయ సంచాలకులు వెంకటేశ్వర, వ్యవసాయ మండలాధికారి శైలజ, కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భారత లవ కుమార్, పాక మల్లేష్ యాదవ్, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ సెల్ అధ్యక్షులు మరి నర్సింహారెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి బండారు ప్రకాష్ రెడ్డి, కౌన్సిలర్ రెడ్డి వేణు మంజుల వేణుగోపాల్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్లు రామసాని చంద్రశేఖర్ రెడ్డి, మద్ది చంద్రారెడ్డి, నల్ల కిష్టమ్మ, కూసుకుంట్ల అలివేలు మంగ కొండల్ రెడ్డి, ఏనుగు శ్రీనివాసరెడ్డి, కంబాలపల్లి సత్తయ్య యాదవ్, ఉండాటి మల్లేష్, ఎడ్ల సహదేవ్, గుర్రం నర్సిరెడ్డి, సీఈవో బాల్రెడ్డి, సిబ్బంది శ్రీధర్ రెడ్డి ,నాని రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్

**భువనగిరి–నవభూమి:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా త్వరగా పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు జిల్లా అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 18 దరఖాస్తులను స్వీకరించారు. అందులో రెవిన్యూ శాఖ 6, జిల్లా పంచాయతీ అధికారి 4,జిల్లా ఎంప్లాయ్‌మెంట్ 3, డిఇఇ హౌసింగ్, మున్సిపాలిటీ, అటవీ శాఖ, పోలీస్ శాఖ, ఆరోగ్యశాఖ నుంచి ఒక్కొక్కటి చొప్పున రావడం జరిగింది. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, జిల్లా ముఖ్యకార్య నిర్వహణ అధికారి శోభారాణి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## తొమ్మిది చీరలు.. రూ.21 లక్షలు

**కొండమల్లేపల్లి–నవభూమి:** దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా స్థానిక సాగర్ రోడ్డులో త్రీస్టార్ పేపర్ ప్లేట్స్ కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా మాత విగ్రహాన్ని ఆదివారం అత్యంత వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా దుర్గా మాతకు తొమ్మిది రోజులు అలంకరించిన తొమ్మిది చీరలు, లడ్డూ ప్రసాదానికి వేలం పాట నిర్వహించగా రూ.21 లక్షలు ఆదాయం సమకూరినట్లు నిర్వాహకులు తెలిపారు. చిన్నారులు, యువతులు, మహిళలు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. పూజారులు భాస్కరశర్మ, అశోక్, కమిటీ సభ్యులు శేఖర్, బాబు, ఆంజనేయులు, ఇద్ది రాములు, ఈదయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చండూరు: మండల పరిధిలోని గొల్లగూడేంలో రాక్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారి పట్టు వస్త్రాలు ఆదివారం వేలం పాట నిర్వహించారు. ఎక్కువ మొత్తంలో పోటి పడగా నరాముల నగేష్ యాదవ్ రూ.1.20 లక్షలకు సొంతం చేసుకున్నారు.

## వైద్య విద్యార్థిని చదువుకు చేయూత

### ఎన్ఆర్ఐ వెంకట్‌గౌడ్ ఆర్థిక సాయం
### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా చెక్కు అందజేత

**ఆలేరు–నవభూమి:** ఎంతో కష్టపడి నీట్‌లో ఎంబీబీఎస్ సాధించినా ఫీజు చెల్లించేందుకు స్థోమత లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థినికి జిల్లాకు చెందిన ఎన్ఆర్ఐ చేయూతనందించారు. వనపర్తి జిల్లా వీపనగండ్ల మండలం కాల్వరాల గ్రామానికి చెందిన బొరెల్లి గౌరి నీట్‌లో మంచి ర్యాంకు సాధించింది. కానీ, చదువుకు ఆర్థిక పరిస్థితి సహకరించడం లేదని మీడియా, సోషల్ మీడియా వేదికగా తన ఆవేదనను పంచుకున్నది.

విషయం తెలుసుకున్న అమెరికాలో స్థిరపడ్డ మండలంలోని శారాజీపేట గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ దూడల వెంకట్‌గౌడ్ ఆమెకు చదువుకు సహకారం అందించేందుకు ముందుకు వచ్చారు. సోమవారం తన తండ్రి దూడల రవీందర్‌గౌడ్‌ను హైదరాబాద్‌కు పంపి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతులమీదుగా రూ.లక్షన్నర చెక్కును గౌరి, ఆమె తల్లిదండ్రులకు అందించారు. ఈ సందర్భంగా వెంకట్‌గౌడ్ చొరవను కేటీఆర్ అభినందించారు. గౌరి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

